విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 10, ఆగస్టు 2024

దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్లను బహిష్కరించండి

- వ్యవసాయ రంగాన్ని కార్మిక రంగాన్ని కాపాడండి..

విశాలాంధ్ర, బ్యూరో అనంత పురం : దేశ సంపదను కేంద్రం కార్పొరేట్ సంస్థలకు దోచి పెడు తున్న వాటిని వ్యతిరేకిస్తూ శుక్ర వారం కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చాఅఖిల భారత ఆధ్వర్యంలో "క్విట్ కార్పొ ంట్-సేవ్ అగ్రికల్చరల్" నినాదంతో అనంతపురం లలిత కళాపరిషత్తు కూడలి నుండి వందలాది మంది ర్యాలీతో టవర్ క్లాక్ దగ్గర వద్ద నిరసన చేపట్టారు. ఆగస్టు 9 భారతదేశ స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం వదిలి వెళ్లిపోవాలని నాడు గాంధీ క్విట్ ఇండియా పిలుపునిచ్చారని నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతున్నా రని. క్విట్ కార్పొరేట్ సేవ్ అగ్రికల్చర్ నినాదంతో శుక్రవారం కార్యక్రమం చేపట్టారు. ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ అధ్యక్షత వహించగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లి కార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాజారెడ్డి, రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌లరెడ్డి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,, సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగమణి, రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు ,రైతు కూలి సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కౌలురైతు సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి బాల రంగయ్య, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు ముఖ్యఅథితులుగా హాజరై మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్లో బడాబాబులకు రాయితీలు ఇచ్చి ప్రజలపై వేల కోట్ల రూపాయలు భారాల మోపారని, రైతులకి విత్తనాలు, పురుగుమం దులు, ఎరువులు సబ్సిడీలు కోత పెట్టారని ఒకవైపు దేశం పౌష్టిక ఆహారం లోపం బాధపడుతుంటే సమగ్ర శిశు సంక్షేమ శాఖకి 300 కోట్లు తగ్గించారని, ఈ కాలంలో ఉపాధి హామీ జాబు కార్డులు 35 లక్షలు రద్దు చేశారని. ఉపాధి హామీకి నిధులు కోత పెట్టారని, కార్పొరేట్ కంపెనీలకి లాభాలు కలిగించేలా నూతన విధానాల్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఉపాధి కల్పించే చర్యలు లేకుండా ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి రూ.50వేల కోట్ల ఈ బడ్జెట్లో నిధులు సేకరించాలని నిర్ణయం చేశారని. ఇది పూర్తిగా కార్పొరేట్ బడ్జెట్ అన్నారు ఎన్నికలకు ముందు పార్లమెంట్లో మోదీ మూడు రైతు వ్యతిరేక చట్టాల్ని రద్దు చేస్తానని హామీ ఇచ్చి అనంతరం మరిచారన్నారు. మూడు నల్లవ్యవ సాయ చట్టాలు అధికారికంగా రద్దు చేస్తాం, స్వామి నాథన్ కమిటీ సిఫారసులు అమలు చేసి 2020 సవంత్సరానికి రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రగాల్బాలు పలికిన మోడీ కార్పొరేట్ రంగానికి ఎర్ర తివాచి పరిచి రైతులను నట్టేట ముంచుతున్న మోడీని చర్యలని రైతులు తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు, దస్తగిరి, యేసు రత్నము,ఏ .మల్లికార్జున, వెంకట నారాయణ, చిరంజవి పాల్గొన్నారు.

మాజీ సీఎం బుద్ధదేవ్ మరణం తీరని లోటు

సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర, అనంతపురం: మాజీ సీఎం బుద్ధదేవ్ మరణం బెంగాల్ సాహిత్య, సంస్కృతికి తీ రని లోటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిస్టు దిగ్గజ నేత, పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య కన్నుమూత దిగ్భ్రాంతికరం అన్నారు. కమ్యూనిస్టు యోధుడు జ్యోతి బసు తర్వాత 2000 సంవత్సరంలో బెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2011 వరకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు. కోల్కతాలోని ప్రెసిడెన్సీ కాలేజ్ పూర్వ విద్యార్థి ఆయన పూర్తిస్థాయిలో రాజకీయాల్లోకి అడుగు పెట్టి ఉపాధ్యాయుడుగా పనిచేశారు. 1977లో తొలిసారి కాశీపూర్ బెల్గాచియా నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు అన్నారు. బుద్ధదేవ్ భట్టాచార్య 1944 మార్చి 1న ఉత్తర కోల్కతాలో జన్మించడం జరిగిందన్నారు. 1966 లో సిపిఎం ప్రాథమిక సభ్యుడు అయ్యాడన్నారు. కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య రచయితగా తన పద్యాలు గద్యాలు అనువాదాలతో బెంగాల్ సాహిత్యం సంస్కృతి చరిత్రలను సుసంపన్నం చేశారని పేర్కొన్నారు. ప్రఖ్యాత మేధావిగాను గౌరవించబడ్డారు బెంగాల్ సాహిత్య సాంస్కృతి రంగానికి ఆయన లేని లోటును పూడ్చలేనిది అన్నారు. కామ్రేడ్ బుద్ధదేవ బట్టాచార్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పేకేటి వెంచర్స్‌తో మిట్స్ కళాశాల ఒప్పందం..

విశాలాంధ్ర, జెఎన్‌టీయూఏ: మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల, పేకేటి వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. సాంకేతిక విద్యా ప్రక్రియను సుసంపన్నం చేయడానికి, సివిల్ ఇంజనీరింగ్ క్రమశిక్షణలో విద్యార్థులకు అందించే విద్య నాణ్యతను పెంపొందించ డానికి సంయుక్తంగా పని చేయడానికి ఈ అనుబంధ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. కళాశాల చివరి సంవత్సరం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉమ్మడి మార్గదర్శకత్వంలో ప్రాజెక్ట్ వర్క్‌లను, పరిశోధనను ఎంచుకోవడానికి, నిర్వహించడానికి ఈ కంపెనీ తరుపున అందిస్తారని అని అన్నారు.

సాయుధ పోలీసు బలగాల పరేడ్ సాధన

విశాలాంధ్ర, అనంతపురం: జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు... అనంతపురం పోలీసు పరేడ్ మైదానంలో ఈనెల 15 వ తేదీన నిర్వహించే పంద్రాగస్టు వేడుకలకు సాయుధ పోలీసు బలగాలు సాధన చేస్తున్నాయి. స్థానిక పరేడ్ మైదానంలో కొనసాగుతోన్న పరేడ్ ప్రాక్టీస్ ను ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ ఈరోజు పర్యవేక్షించారు. ఏ.ఆర్ సాయుధ పోలీసు బలగాలతో పాటు డాగ్ స్క్వాడ్ మరియు ఎన్ సి సి విద్యార్థులు సాధన చేశారు. జాతీయ సమైక్యత, దేశభక్తి భావం వెల్లువిరిసేలా, నలుదిశలా వ్యాపించేలా పరేడ్ నిర్వహించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈసాధనలో ఆర్ ఐ లు మధు, రాముడు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

బంజారాలు ప్రతిఒక్కరూ విద్యావంతులు కావాలి : కలెక్టర్

విశాలాంధ్ర, ఉరవకొండ : ఆదివాసి దినోత్సవం సందర్భంగా శుక్రవారం అనంతపురం గిరిజన భవన్‌లో ఏర్పాటైన ఆదివాసి దినోత్స వంలో ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండా గ్రామ మహిళలతో కలెక్టర్ వినోద్ కుమార్ కొద్దిసేపు వేషాధారణతో వారి సాధకబాధలను అడిగి తెలుసుకున్నారు. బంజారాలు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఐకమత్యంతో మెలిగి విద్యావంతులైనప్పుడు సమాజంలో మనుగడ ఉనికి గౌరవం లభిస్తుందని తెలిపారు. బంజారా జాతీయ నేత ఎస్.కె కేశవ నాయక్ బంజారా గిరిజన సమైక్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎస్ కే మహేష్ నాయక్ నేతృత్వంలో బంజారా సాంప్రదాయ రీతిలో నగరం రోగిస్తూ దాల్ తల్వార్ తిప్పుతూ జిల్లా కలెక్టరుకు ఎర్రతలపాక ధరించి ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తులసీదాస్ నాయక్ సుబ్రహ్మణ్యం నాయక్ రమావత్ లక్క నాయక్ సభవాట్ లక్ష్మానాయక్ ఎం ఎస్ ఎర్రి స్వామి నాయక్ మాజీ సర్పంచ్ రామక్కబ్బాయి సత్యబామాబాయి జమీల భాయ్ సక్కుబాయి చిన్ని బాయ్ సునీత బాయ్ తదితరులు పాల్గొన్నారు

సమస్యలపై సభ్యుల నిలదీత..

వాడివేడిగా ఉరవకొండ మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర,ఉరవకొండ: సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎంపిటిసి,సర్పంచులు వివిధ ప్రభుత్వ శాఖ అధికారులను నిలదీశారు. శుక్రవారం ఉరవకొండ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. జడ్పిటిసి సభ్యురాలు ఏసి పార్వతమ్మ హాజరయ్యారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు వన్నూరు సాహెబ్, వ్యాసాపురం సర్పంచ్ సీతారాములు మాట్లాడుతూ తాగునీరు సరఫరాలో పూర్తిగా విఫలం చెందారని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను నిలదీశారు. దీనిపై జెఈ మాట్లాడుతూ త్వరలోనే నీటి సమస్యను పరిష్కరిస్తామని ఈనెల 9 నుంచి 13 వరకు ఇంటింటికి కొళాయిలపై పల్స్ సర్వే చేపడుతున్నామన్నారు. వ్యాసాపురం గ్రామంలో లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ బియ్యం అందడం లేదని దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు. దీనిపై ఉరవకొండ తాసిల్దార్ మహబూబ్ బాషా మాట్లాడుతూ వారం రోజుల్లో లబ్ధిదారులకు సక్రమంగా బియ్యం తదితర సరుకులు అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆ గ్రామంలో ఇల్లు నిర్మించకుండానే బిల్లులు మంజూరు చేశారని రాయంపల్లి సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ అవినీతికి పాల్పడుతున్నాడని వీటిపై చర్యలు చేపట్టాలని సర్పంచ్ సీతారాముల ఆరోపించారు. నేరమెట్ల సర్పంచ్ యోగేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖ ఏఈ నిర్లక్ష్యం కారణంగా జగనన్న కాలనీలో విద్యుత్ సౌకర్యం కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. అవసరం ఉన్న చోట ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ పోల్స్‌ను ఏర్పాటు చేయడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మిగతా సభ్యులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న గుడ్లలో నాణ్యత లేదని దీనిపై విచారణ చేపట్టాలన్నారు. ఉరవకొండలో జనరిక్ మెడికల్ షాప్‌లు ఏర్పాటు చేయాలని ఆయుర్వేద ఆసుపత్రికి తక్షణమే డాక్టరును నియమించాలని ఉరవకొండ ఎస్కే ప్రభుత్వ హైస్కూల్ వెనుక భాగాన మరో గేటు ఏర్పాటు చేయాలని ఇంద్రావతి- ఉరవకొండ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీపీ నరసింహులు మాట్లాడుతూ సభ్యులు అడిగిన అన్ని సమస్యలను అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు సమన్వయంతో పరిష్కారానికి కృషి చేయాలన్నారు ఎంపీడీవో సుబ్బరాజు మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

చెస్ టోర్నమెంట్ కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర, గుత్తి (గుంతకల్) : స్థానిక సీపీఐ కార్యాలయంలో సెప్టెంబర్ 1న చేగు వేరా మెమోరియల్" చదరంగం పోటీలు, నిర్వహిస్తున్నట్లు కరపత్రాలను సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు గోవిందు మాస్టర్ చెస్ అకాడమీ సభ్యులు అనీల్‌కుమార్ రామారావు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి సహాయ కార్యదర్శి మహేశ్ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ చేతులు మీదుగా విడుదల చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు మాస్టర్ చెస్ అకాడెమీ సభ్యులు అనిల్ కుమార్,రామారావు మాట్లాడుతూ.. యువత ,విద్యార్థులు ఆలోచన పెంచి జ్ఞానన్నీ అభివృద్ధి చేస్తున్న చెస్ పోటీలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని టోర్నమెంట్ తేదీ 1న ఉదయం 9 గంటలకు సీపీఐ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించబడును ఆసక్తి కలవారు తమ పేర్లను 9642572763 రిజిస్టర్ చేసుకోవాలని ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య వ్యకాసం జిల్లా నాయకులు దేవేంద్ర ప్రజా నాట్య మండలి మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్ పుల్లయ్య పాల్గొన్నార

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవం

విశాలాంధ్ర, అనంతపురం .. అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్(ఆర్.ఎం.ఓ) డాక్టర్ గుజ్జుల హేమలతకు మరో అరుదైన అవకాశం దక్కింది. 2024-25 సంవత్సరానికి ఈ నెల 6న ఎన్నికలు నిర్వహించగా, శుక్రవారం ఫలితాలు ప్రకటించారు. అయితే డాక్టర్ గుజ్జుల హేమలతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆమె ఏపీ ప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్ అనంతపురం జిల్లాశాఖ ఆర్థిక కార్యదర్శిగా కొనసాగుతున్నారు. డాక్టర్ హేమలత గురించి.. కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజ్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన హేమలత.. గుంటూరు మెడికల్ కాలేజ్‌లో పీజీ పూర్తి చేశారు. 2002 నుంచి అనంతపురంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో చిన్న పిల్లల వార్డులో చిన్న పిల్లల డాక్టర్ గా విశిష్ట సేవలు అందించారు. 2022 నుంచి కడప మెడికల్ కాలేజ్ లో పని చేసిన ఆమె..కళ్యాణదుర్గం ఏరియా ఆస్పత్రిలో 9 నెలల పాటు సేవలు అందించారు. ఆ తరువాత ఇప్పటి వరకు అనంతపురం సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓగా కొనసాగుతున్నారు.

బీటెక్ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర, జేఎన్టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతి విశ్వవిద్యాల అనంతపురము విశ్వవిద్యాలయం పరిధిలో జూన్, జూలైలలో నిర్వహించిన బీ.టెక్ 1వ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్23) రెగ్యులర్, బీ.టెక్ 1వ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్20), (ఆర్19), (ఆర్15) సప్లిమెంటరీ ఫలితాలు, బీ.టెక్ ఒకటో సంవత్సరం 1వ సెమిస్టర్ (ఆర్23),(ఆర్20),(ఆర్19), (ఆర్15) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ.కేశవరెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య బి.చంద్ర మోహన్ రెడ్డి తెలిపారు. పరీక్షా పలితాలను జెఎన్టియు వెబ్సైట్లో తెలుసుకోవచ్చని సూచించారు.

హెచ్‌ఎల్‌సీ కెనాల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

విశాలాంధ్ర, శింగనమల: సింగనమల నియోజకవర్గం నార్పల మండలం వెంకటం పల్లి గ్రామం దగ్గర ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హెచ్ఎల్‌సి కాలువను పరిశీలించారు. రైతులతో కలసి వర్షాన్ని కూడా లెక్కచేయకుండా వర్షంలో తడుస్తూ కాలువ ను పరిశీలించారు, అనంతరం మాట్లాడుతూ హెచ్ఎల్సి కాలువ మరమ్మత్తులు చేయకపోవడంతో పెద్ద పెద్ద బండరాళ్లతో ముసుకపోయిం దని కాలువను పూడిక తీస్తే రైతులకు నీరు సక్రమంగా సరఫరా అవుతుందని,చివరి ఆయకట్టుకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు, వీలైనంత త్వరగా కాలువ మరమ్మత్తులు చేపట్టాలని హెచ్చెల్సి అధికారులకు ఆదేశాలిచ్చారు, కార్యక్రమంలో అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

విశాలాంధ్ర, యాడికి : మండల కేంద్రంలోని వేములపాడు రోడ్డులో ఎన్ఆర్ఐ చందగాని నాగ శేఖర్ ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశానికి తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి శుక్రవారం హాజరయ్యారు. నూతన గృహప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొని నాగ శేఖర్, అనిత దంపతులకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, రాజశేఖర్, మనోహర్ చౌదరి, నరసింహ చౌదరి, నీలకంఠ రెడ్డి పాల్గొన్నారు.

12 నుంచి సర్పంచులకు శిక్షణ

ట్టవిశాలాంధ్ర,బొమ్మనహాల్ : బొమ్మనహాల్ మండల సర్పంచ్లకు ఈ నెల 12 సోమవారం నుంచి శిక్షణ తరగతులు నిర్వహిస్తుట్లు ఎంపీడీవో రఘునాథ్ ఈవోపీఆర్డీ దాస్ తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బొమ్మనహాల్ మండలంలోని 19 గ్రామపంచాయతీ సర్పంచకు 12 నుంచి 144 వరకూ మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE
M.V.C.No: 2463 of 2023
Petitioner: Sri.B. Kubendra Naidu and another
Respondents: The New India Assurance Co.Ltd., and another
NOTICE
Notice to 2nd respondent
Sri. Talari Ramaswamy, s/o. Talari Linganna, Door No. 2-57, Kallur, Gariadinne Mandal, Ananthpur District, Andhrapradesh - 515774.
Take notice that the above petition is filed against you by the petitioner for the recovery of compensation of Rs.50,00,000/- due to the Death of B.Hemanth in a road accident occurred on 25.02.2023 at about 01.30 A.M. involving your vehicle Tempo bearing Reg. No. Ap-39-T-8318 near Agricultural Market Committee Check Post near Toll Gate, on Punganur - Palamaner Road.
The hearing of the said case is fixed to be held on 09.09.2024. Your are hereby directed to appear on that day before the Court at 11.00 'O' clock personally or through your Advocate, failing which the matter will be determined Ex-parte.
Given under my hand and seal of the Court on 23rd day of July 2024.
//By order of the Court//
DANEIL JAIRAJ,
Advocate for petitioner
KOLAR.

ప్రభుత్వ సహకార డైరీ ద్వారా పాడి రైతులను ఆదుకోవాలి

- ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున

విశాలాంధ్ర, అనంతపురం అర్బన్ : అనంతపురంలో ప్రభుత్వ సహకార డైరీ ని పునరుద్ధరణ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . శుక్రవారం అమూల్ సంస్థ పాలసేకరణ సభ్యులతో కలిసి చిరుతల మల్లికార్జున జేఎన్టీయూ రోడ్డు లో ఉన్నా డైరీ ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఈ నెల 11 నుంచి అమూల్ పాలసేకరణ నిలిపివేస్తున్నారని దీంతో ఎక్కువ సంఖ్యలో ఉన్నా మహిళా పాడి రైతులు నిరాశ్రయులు అవుతారన్నారు . వ్యవసాయానికి అనుగుణంగా భూములున్నప్పటికీ పూర్తిగా వర్షాధార ప్రాంతం కావడంతో అత్యధికులు పశువుల పోషణ ద్వారా జీవిస్తున్నారని తెలిపారు. ఏపీ డైరీ వారు అమూల్ తో ఒప్పందం చేసుకొని జిల్లా వ్యాప్తంగా 200 మహిళా సహకార సంఘాలు ఏర్పాటు చేసి 16 వేల లీటర్ల పాల సేకరణ చేస్తున్నారని అందుకోసం ప్రభుత్వం సుమారు 100 వంద కోట్లు ఖర్చు చేసిందన్నారు . అమూల్ సంస్థ పాడి కొనుగోలుకు రుణాల సైతం ఇప్పించిందని ఇతర డైరీలో ఈ సౌకర్యం లేదని అమూల్ కేంద్రాలు మూతపడితే పాడి రైతుల బతుకులు ఆగమ గోచరంగా మారుతాయి అన్నారు. అమూల్ సంస్థ గడిచిన మూడేళ్లుగా లీటర్ కి ఐదు నుంచి రూ.20లు వరకు పాడి రైతులు లబ్ధి పొందు తున్నారని, బ్యాంకుల ద్వారా రుణాలు రుణాలు కూడా పొందారు అన్నారు. అమూల్ కేంద్రాలు మూసివేస్తే ప్రైవేటు డైరీలు పాల సేకరణ ధరలు తగ్గించేస్తాయని అప్పుడు పాడి రైతుల పరిస్థితి నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందుకోసం ప్రభుత్వం జేఎన్టీ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ సహకార డైరీ పునరుద్ధరణ చేయాలన్నారు. సుమారు 7 ఎకరాల్లో ఉన్న ప్రభుత్వ డైరీలో కోట్ల రూపాయల విలువ చేసే యంత్ర పరికరాలు ఉన్నాయన్నారు. ఆ యంత్రాలు నిర్వీరామం కాకుండా డైరీకి పూర్వవైభవం తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేయాలని లేదా అమూల్ సంస్థతో ఒప్పందం చేసుకొని పాలసేకరణ నిలుపుదల చేయకుండా పాడి రైతులకు న్యాయం చేయాలని మల్లికార్జున కోరారు. అనంతరం సహకార డైరీ డి.డి. ప్రభాకర్ రెడ్డిని డైరీ మేనజర్ నారాయణమ్మను కలిసి పాడి రైతులకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాలసేకరణ సభ్యులు నెలపాల నాగరాజు, రాజు, పాలమూరు మాధవి, రాప్తాడు కృష్ణవేణి, భోగినేపల్లి అరుణమ్మ, సోమలింగా రెడ్డి, శివలింగా, కేశవ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖలో ఉద్యోగుల ఖాళీలపై శ్వేత పత్రం విడుదల చేయాలి

ఏఐవైఎఫ్ నాయకులు

అనంతపురం బ్యూరో, విశాలాంధ్ర : ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. లెనిన్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అనంతపురం నీలం రాజశేఖరరెడ్డి భవనం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు ఆనంద్ అధ్యక్షతన నిర్వహించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు మాజీ రాష్ట్ర నాయకులు సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లెనిన్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగాల ఖాళీల పైన శ్వేత పత్రం విడుదల చేసి వాటి భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు నిరుద్యోగ భృతి విషయంలో కూటమి ప్రభుత్వం అనేకఆంక్షలు విధిస్తుందని అయితే ఎన్నికలకు ముందు ఈ ఆంక్షలు ఏం చెప్పకుండా అధికారం చేపట్టిన తర్వాత ఆంక్షలు పెట్టడం సబబు కాదని కావున ఎలాంటి షరతులు లేకుండా 45 ఏళ్ల వయసు వరకు గల నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం 16 వేలఉపాధ్యాయ పోస్టులకి డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసిందని, గత ప్రభుత్వ నిర్వహకం వల్ల పాఠశాలలో ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయనే విషయాన్ని బయటపెట్టలేదు కావున ప్రస్తుతం ప్రభుత్వం దగ్గర ఉన్న లెక్కలు బయట పెట్టాలన్నారు. గత ప్రభుత్వం ఎన్ని పాఠశాలలను మూసి వేసిందో, తెలుగు మీడియం పేరుతో, జివో 117 పేరుతో ఎన్ని ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిందో ప్రజలకు వివరించాలని కోరారు.ఎస్జీటీ పోస్టులు భర్తీలో నాలుగు జిల్లాలకు తీవ్ర అన్యాయం జరుగిందన్నారు . ముఖ్యంగా నెల్లూరు 104, ప్రకాశం 124, శ్రీకాకుళం 144, అనంతపురం 183 పోస్టులు మాత్రమే చూపించారని, దీంతో ఆ నాలుగు జిల్లాల అభ్యర్థులలో ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ నాలుగు జిల్లాలకు పోస్టులు సంఖ్య పెంచి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. అప్రెంటిష్ విధా నాన్ని, జీవో 117ను రద్దు చేయాలని, గత 9 సంవత్సరాలాగా డీఎస్సీ నోటిఫికేషన్ లేనందున వయోపరిమితి సడలింపు 45కు పెంచాలని వారు కోరారు. గత ప్రభుత్వం రద్దు చేసిన పాఠశాలలను, పీఈటీ పోస్టులను పునరుద్ధరించాలన్నారు. వ్యాయామ విద్యను కాపాడాలనీ. ప్రస్తుతం ప్రకటిం చిన డీఎస్సీ పోస్టులలో సెకండ్ గ్రేడ్ టీచర్ పోస్టులు తక్కువగా ఉన్నాయని , వాటి సంఖ్యను పెంచి పేదల ప్రాథమిక విద్యను కాపాడాలని త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ వస్తున్న నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ మరియు స్టడీ మెటీరియల్ ఇవ్వాలని డిమండ్ చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడతు సెప్టెంబర్ 3,4,5 తేదీన నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ లో చేరించి ఉద్యమ కార్యాచరణ చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులు మోహన్ కృష్ణ హాయ్ కార్యదర్శులు రాకెట్ల రాము రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి ధనుంజయ రాయదుర్గం నియోజకవర్గం నగర అధ్యక్షులు శ్రీనివాసులు చాంద్ భాషా, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

ప్రాజెక్టులు కట్టమంటే.. ఐదేళ్లలో పేర్లు మార్చడమే జగన్ చేసిన పని

పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర,రాప్తాడు : గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రాజెక్టులు కట్టమంటే.. ఉన్న ప్రాజెక్టులకు పేర్లు మారుస్తూ పైశాచిక ఆనందం పొందారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రామగిరి మండలంలో ఉన్న పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్ కు పరిటాల రవీంద్ర పేరును పునరుద్ధరించడంపై వారు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. 2014 నుంచి 2019మధ్య టీడీపీ పాలనలో జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించేందుకు అప్పటి సీఎం చంద్రబాబు రూ.804కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను, పుట్టకనుమ, సోమరవాండ్లపల్లి ప్రాజెక్టులను తీసుకొచ్చారు. పేరూరుకు నీరు తీసుకొని రావాలని మొదటి నుంచి తపించిన పరిటాల రవీంద్ర పేరును ఈ పథకానికి పెట్టాలని చంద్రబాబు నిర్ణయం తీసుకుని పరిటాల రవీంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంగా నామకరణం చేసి పనులు ప్రారంభించామన్నారు. అప్పట్లో ఈ స్కీమ్ కోసం నిధులు కేటాయించి.. భూసేకరణ కూడా చేశారని.. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రాజెక్టు పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోగా ఈ స్కీమ్ కు పరిటాల రవీంద్ర పేరు తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ వైఎస్ఆర్ అప్పర్ పెన్నార్ ప్రాజెక్టుగా మార్చడంపై అప్పట్లోనే నియోజకవర్గ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. అయినా వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని సునీత అన్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జీ.ఓ.ఎం.ఎస్ నెంబర్-35 ద్వారా రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు పూర్వపు పేర్లను పునరుద్ధరించారని.. ఇందులో భాగంగా పేరూరు ప్రాజెక్ట్‌కు, డాక్టర్ వైఎస్ఆర్ అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు పేరును మార్చి తిరిగి పరిటాల రవీంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం గా మార్చడం హర్షం వ్యక్తం చేయడంతో పాటు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక నుంచి ఈ ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు

మునికోటి త్యాగానికి ప్రతి రూపం

మాజీ మంత్రి సాకే శైలజ నాథ్

విశాలాంధ్ర, అనంతపురం అర్బన్ : మత్యువుతో పోరాడుతూ కూడా 'ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు' అంటూ నినదించి ప్రాణత్యాగం చేసి అమరుడైన మునికోటి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి గుండెల్లో త్యాగానికి ప్రతి రూపంగా శాశ్వతంగా నిలిచిపోయాడని మాజీ మంత్రి సాకే శైలజ నాథ్ అన్నారు. శుక్ర వారం అనంతపురం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రత్యేక హెూదా కోసం ప్రాణ త్యాగం చేసిన మునికోటి వర్ధంతి సంధర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాలలర్పించారు. శైలజ నాథ్ మాట్లాడుతూ మునికోటి ఆశయాలను సాధించాలంటే, అన్నీ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలిసికట్టుగా పోరాడి ప్రత్యేక హెూదా, విభజన హామీలను సాధించడమే అతడికి మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. నాటి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో, నేడు తన ఆత్మబలిదానంతోనైనా రావణకాష్టంలా తగలబడుతున్న ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రత్యేక హెూదా, విభజిత అంశాల జల్లులతో శాంతింపజేస్తారని ఆశించిన రామ మునికోటికి నిరాశే ఎదురైందని, రాబోయే తరాల వారి భవిష్యత్ అయినా బాగుండాలనే ఉద్దేశంతో అతడు ప్రాణత్యాగం చేశాడన్నారు. ఆగస్టు 9 వ్య తేదీకి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని క్విట్ ఇండియా ఉదయం ప్రారంభం అయిన రోజుని శైలజ నాథ్ గుర్తుచేశారు

తహసీల్దార్‌కు సన్మానం

విశాలాంధ్ర, డి.హీరేహాల్ : ఇటీవలే నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాహసిల్దార్ అనిల్ కుమార్ ను మండల పరిధిలోని మలపన గుడి తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ అనిల్ కుమార్ ను కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మలపన గుడి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమేష్, తిమ్మప్ప, కృష్ణ, దుర్గన్న, డిటి బసవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, శనివారం 10, ఆగస్టు 2024

బడా కంపెనీలను బహిష్కరించండి..

- వ్యవసాయాన్ని పరిరక్షించండి
- ఏపీ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.కాటమయ్య

విశాలాంధ్ర-ధర్మవరం : బడా కంపెనీలను బహిష్కరించాలని వ్యవసాయాన్ని ప్రభుత్వాలు పరిరక్షిద్దే దిశగా చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. కాటమయ్య, ఉమ్మడి జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ డి. దిల్షాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు కార్మికుల దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమములో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్ళకు గంతలు కట్టుకొని తమ నిరసనను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బడా కార్పొరేట్ కంపెనీలను బహిష్కరించాలని, క్విట్ ఇండియా రోజున బడా కార్పొరేట్ కంపెనీలను బహిష్కరించండి అన్న నినాదంతో నిరసన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరిగింది అని తెలిపారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్ కంపెనీలకు రాయితీల్ని, రుణాలను మంజూరు చేసిందని, విమర్శించారు. వ్యవసాయ రంగంలో రైతులకు అనుకూలమైన రుణ విమోచన చట్టం, విత్తన చట్టం, స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయమంటే కనీసం పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉత్పత్తులని పది రెట్లు ఎక్కువగా అమ్ముతున్న బడా కార్పొరేట్ కంపెనీలకి అనేక రాయితీల్ని, రుణాల్ని ప్రజాధనాన్ని ఉదార స్వభావంతో అందిస్తున్నారని మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతుకు మాత్రం నోట్లో మట్టి కొడుతున్నారని నిట్టూర్చారు. బ్యాంకుల రుణాలు ఎగ్గొట్టిన బడా కంపెనీలకి మళ్లీ రుణాలు మాఫీ చేసి, రుణాలు మంజూరు చేస్తున్నారని, బీజేపీ పాలన బడా కార్పొరేట్ కంపెనీల అనుకూల పాలనగా, అనుకూల చట్టాలు చేసే ప్రభుత్వంగా తయారైందని ఎద్దేవా చేశారు. అన్ని వ్యవసాయ ఉత్పత్తి పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలనే డిమాండ్‌ను నేటికీ నెరవేర్చలేదని ప్రభుత్వంపై ధ్వజమెత్తరు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయించే కంపెనీలు, అన్ని పంటల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే బడా కంపెనీలను దేశంలో నిషేధించాలని డిమాండ్ చేశారు. రైతుల్ని బడా కంపెనీలు దోపిడీ చేసి వారి రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నాయని ఆవేదన చెందారు. కేంద్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం బడ్జెట్లో రైతులకు కార్మికులకు నిధులను తగ్గించి కార్పొరేట్లకు అనుకూలంగా ఉంటే చట్టాలను ఈరోజు తీసుకురావడం దారుణమన్నారు. కార్మికులకు సంబంధించిన 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చిన ఈ బిల్లులను అమలు చేయడానికి కూడా కేంద్రం పూనుకోవడం దారుణమని తెలిపారు. దీనివల్ల యజమానులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా ఉండే ఈ లేబర్ కోడ్లను కూడా కార్మికులు పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ కానీ కనీస మద్దతుగాని ప్రకటించకపోవడం మోసపూరిత చర్య అని విమర్శించారు. ఈ మధ్యకాలంలో కార్పొరేట్లకు దాదాపు 16 లక్షల కోర్లు కేంద్రం మాఫీ చేసిందని అదేవిధంగా రైతులకు ఎటువంటి రాయితీలు గాని ఇవ్వడం లేదని వారు దుయ్యపట్టారు. కేంద్రం రైతుల, కార్మికుల, పేదల యొక్క ధనాన్ని కార్పొరేట్లకు ఇస్తూ, వారికి యాక్షన్ కూడా 30 శాతం ఉన్న వాటిని 20 శాతంనకు తగ్గించిందని తెలిపారు. దీనివల్ల ధనవంతులు కార్పొరేట్ వాళ్లు అవుతున్నారని పేదలు, కార్మికులు, కర్షకులు ఇంకా కింది స్థాయికి దిగిపోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జేవి. రమణ, కో కన్వీనర్ అయూబ్ కాన్, రైతు సంఘం జిల్లా నాయకులు శేషంపల్లి మారుతి, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరప్ప, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు మహదేవ్, చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి, వెంకటనారాయణ, వెంకటస్వామి, రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు రమణ, డబ్బు కళాకారుల సంఘం నాయకులు జంగమన్న, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు వెంకటేష్, ముకుంద,లక్ష్మీ ఓబులేష్ ప్రసాద్ చెన్నకేశవులు, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు కోటి, కదిరప్ప, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సవితమ్మకు ఘన స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు

మంత్రి సవితమ్మకు ఘన స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-గోరంట్ల : రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్.సవితమ్మకు గోరంట్ల మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా గోరంట్ల మండలానికి విచ్చేయడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల సముద్రం క్రాస్, మల్లాపల్లి కొత్తపల్లి బస్ స్టాప్ మరియు గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయగారిపల్లి క్రాస్ వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో మంత్రి చేతులమీదుగా కేక్ కట్ చేసి స్వాగతం పలికారు,

అలాగే తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట గిరిజన మహిళలు మంత్రికి స్వాగతం పలికారు. అలాగే స్టేట్ బ్యాంక్ ఎదుట జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో మంత్రికి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. బస్టాండ్ సర్కిల్ నందు ఎన్జీవో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భారీ గజ మాలతో ఘనంగా సత్కరించారు, అలాగే మంత్రి బస్టాండ్ సర్కిల్లోని ఎన్టీఆర్ విగ్రహానికి మరియు వాల్మీకి మహర్షి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే నాగలకట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమ్మల శ్రీధర్ బాణాసంచా పేల్చి మంత్రికి ఘన స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంత్రికి ఘన స్వాగతం పలకగా మంత్రి శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొని ఆర్యవైశ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎంపీపీ ఎంపీటీసీ నిమ్మల విద్యాధరణ యువ శేఖర్‌లు మంత్రికి పూల బొకే అందజేశారు. అనంతరం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప స్వగృహంలో ఏర్పాటుచేసిన తేనేటి విందుకు మంత్రి హాజరయ్యారు. అలాగే మండలంలోని గౌని వారి పల్లి గ్రామంలో మంత్రికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ప్రభుత్వ రేషన్ షాపును ప్రారంభించారు అనంతరం పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం తో పాటు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి నరసింహులు జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్, బాలకృష్ణ చౌదరి ఉత్తమ రెడ్డి నరేష్‌కుమార్, నిమ్మల శ్రీధర్ నిమ్మల చంద్రశేఖర్, నిడిమామిడి, అజ్మతుల్లా, కన్నారెడ్డి, చెన్నారెడ్డి, సుధాకర్ రెడ్డి, వార్డ్ మెంబర్ నాగరాజు, అశ్వర్థ రెడ్డి, ఉమర్ ఖాన్, బెళ్ళాల చెరువు చెరువు చంద్ర, మనోహర్, మూర్తి, నబి రసూల్, జయరాం, శ్రీనివాసులు, తిరుపాల్, నాగభూషణం రవి మోహన్, బిజెపి మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, వెంకటాచలం,లక్ష్మీ నరసు, షబ్బీర్ అహ్మద్, జనసేన సురేష్, సంతోష్,అనిల్ కుమార్, నరసింహులు, హాసన్ ఖాన్,బ్రహ్మ, రవి ,ఫిరోజ్ అహ్మద్, అమానుల్ల, రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం..

విశాలాంధ్ర,గోరంట్ల : గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం చేశారని మంత్రి సవితమ్మ తెలిపారు, గోరంట్ల పట్టణంలోని ఉర్దూ హై స్కూల్ నందు మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఆమె మాట్లాడుతూ...ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే ముస్లిం మైనార్టీలతో పాటు ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట వేశారని అదే మాదిరిగా నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఉర్దూ భాషతోపాటు విద్యార్థులు పాఠశాలల అభివృద్ధికి మరింత కృషి చేయడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు, అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, రైటింగ్ ప్యాడ్స్‌లను పెన్నులను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, మంత్రికి స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఎస్ ఆయిషా అజ్మతుల్లా ఉమర్ ఖాన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్మావతి, పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు,

ఆగస్టు 15న వేడుకలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఎస్పీ ఆదేశాల మేరకు పంద్రాగస్టు వేడుకలలో జాతీయ సమై కృత దేశభక్తి జాతీయభావం ఉట్టిపడేలా సాధన చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా ఏఆర్డీఎస్పీ విజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయ పెరేడ్ మైదానంలో సాయుధ పోలీసు బలగాలతో పరేడ్ సాధన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఈనెల 15 వ తేదీన నిర్వహించే పంద్రాగస్టు వేడుకలకు సాయుధ పోలీసు బలగాలు పకడ్బందీగా నిర్వహించాలని సాయుధ పోలీసు బలగాల సాధనలో జాతీయ సమైక్యత దేశభక్తి భావం వెల్లివిరిసేలా నలుదిశలా వ్యాపించేలా పరేడ్ నిర్వహించాలని ఏఆర్ డీఎస్పీ విజయ్‌కుమార్ సూచించారు. ఈసాధనలో ఆర్ఐ వలి, ఆర్ ఎస్ఐలు పాల్గొన్నారు.

గిరిజనులందరికీ గుణాత్మక విద్య

విశాలాంధ్ర-ధర్మవరం: గిరిజనులు అందరికీ గుణాత్మక విద్యను అందించడం, ఆకలిని తొలగించుట, ఆహార భద్రత, ఆర్థిక భద్రత, పౌష్టిక ఆహారాన్ని పెంపొందించి చేయడమే మా లక్ష్యమని స్పెషల్ ఆఫీసర్ చాంద్‌బాషా ఎంపీడీవో నబి తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని రావలచెరువు తండాలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆదివాసులు సమాజంలో ఆర్థిక అభివృద్ధికి నోచుకోక వారి హక్కులకు సంస్కృతి సాంప్రదాయాలకు భంగం కలుగుతుందని వీరిని సమాజానికి దూరంగా నెట్టి వేయబడుచున్నారని, తమ సర్వేల ద్వారా గ్రహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వారిని అభివృద్ధి బాటలో నడిపేందుకే తాము కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎల్లప్ప, వెల్ఫేర్ సిబ్బంది శ్రీధర్, తండా నాయకులు కేశవ, ప్రజలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తల్లం నారాయణమూర్తి, డాక్టర్ ప్రియాంక తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కొత్తపేటలో అర్బన్ హెల్త్ సెంటర్‌లో 50 మంది గర్భిణీ స్త్రీలకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా దాతల సహాయ సహకారములతో వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. నేటి దాతగా సంస్థ అధ్యక్షుడు కల్లం నారాయణమూర్తి నిర్వహించడం శుభదాయకమని తెలిపారు. ప్రశాంత జీవితం కొనసాగించాలంటే ఆందోళన కలిగించే విషయాలకు తప్పనిసరిగా దూరంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి చిన్నప్ప, సంయుక్త కార్యదర్శి మంజునాథ్, వేణుగోపాల్, మనోహర్ గుప్తా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వృథా నీటిన అరికట్టిన అధికారులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో గత కొన్ని నెలలుగా అక్రమంగా నీటి కొళాయి కరెక్షన్లు కలిగి ఉండి, మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న వాటిని గుర్తించి, మున్సిపల్ ఏఈ హరీష్ ఆధ్వర్యంలో పట్టణములోని డిఎల్ఆర్ కాలనీలో వారు అరికట్టడం జరిగింది. దొంగ మార్గాన తీసుకున్న నీటి కొళాయిల వల్ల నీరు లీకేజీ కావడంతో, స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి వృధాగా వెళుతున్న వాటిని మరమ్మత్తులు చేసి, నిలుపుదల చేశారు. అనంతరం ఏ హరీష్ మాట్లాడుతూ ఇంటికి నీటి కులాయి కరెక్షన్ కావాలి అంటే తప్పకుండా మున్సిపల్ కమిషనర్ అనుమతి తీసుకొని, మున్సిపల్ ఆదాయానికి సహకరించాలని తెలిపారు. ఎక్కడైనా దొంగ నీటి కనెక్షన్లు తీసుకున్నట్లు మాకు ఫిర్యాదు అందితే కఠిన చర్యలతో పాటు జరిమానా కూడా విధించడం జరుగుతుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మత్తుకు బానిసైతే జీవితం చిత్తే..

విశాలాంధ్ర-ధర్మవరం: స్వల్పకాలపు ఆనందానికి బానిసగా మారి దీర్ఘకాల భవిష్యత్తును నేటి యువత నాశనం చేసుకుంటున్నది అని సెబ్ ఇన్చార్జి ఎస్సై శివ ప్రసాద్ తెలిపారు. స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో "యువత-భవిత" కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా వరకు డ్రగ్స్ నేరాలు విద్యార్థి దశలోనే నమోదవుతూ, అది వారి ఉజ్వల భవిష్యత్తుకు ఆటంకాలుగా మారుతున్నాయని తెలిపారు. మాదక ద్రవ్యాలు సేవిస్తూ, తరలిస్తూ పోలీసులకు పట్టుబడిన సందర్భాలు అనేకం ఉన్నాయని, ఈ వయస్సులో ప్రతీ ఒక్కరూ వీటిపై అవగాహన కలిగి ఉండటం ఎంతైనా అవసరం అని తెలిపారు. కనుక ఇప్పటినుండి అయినా విద్యార్థినీ విద్యార్థులు వీటిపై అవగాహన కలిగి, మీ చుట్టు పక్కల కూడా ఏదైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ ఎవరైనా కనబడినా 100కి ఫోన్‌చేసి తెలపాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రమేష్ బాబు,వైస్ ప్రిన్సిపాల్ హర్ష వర్ధన్, అధ్యాపక బృందం, సెబ్ కానిస్టేబుల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

కంటిపట్ల జాగ్రత్తలు వహించాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: కంటి పట్ల విద్యార్థులు జాగ్రత్తలను తప్పక పాటించాలని ఆప్తాలమిక్ ఉరుకుందప్ప తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా లోని కోటలోని మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో 95 మంది విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో నలుగురికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. త్వరలో ప్రభుత్వం ద్వారా కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కంటి సంరక్షణ పట్ల పలు విషయాలను కూడా వారికి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో హెడ్మాస్టర్ వహీదా, ఏఎన్ఎం వరలక్ష్మి, ఆశా కార్యకర్త శ్రీ లక్ష్మి పాల్గొన్నారు.

లేబర్ కోడ్ బిల్లు రద్దు చేయాలి

విశాలాంధ్ర-కదిరి : కార్మికుల హక్కులు హరించే లేబర్ కోడ్ బిల్లులను రద్దు చేస్తూ,బడా కంపెనీల నుండి వ్యవసాయాన్ని కాపాడాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం దేశవ్యాప్తంగా క్విట్ కార్పొరేట్ కార్యక్రమంలో భాగంగా తాహసిల్దార్ మురళీకృష్ణకు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్లకు దారాదత్తం చేస్తోందని విమర్శించారు. కార్పొరేట్లకు రాయితీలిస్తూ రైతులు వినియోగించే వ్యవసాయ పరికరాలు, ఎరువుల, క్రిమిసంహారిక మందులపై పన్నులు పెంచిందని తెలిపారు. రైతుల పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జి.ఎల్. నరసింహులు, నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, ముస్తక్, రఫీ, ఆంజనేయులు రైతు సంఘం నాయకులు ఈశ్వర్ రెడ్డి, రామసినాయక్, నారాయణ, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెనుకొండ : కార్పొరేట్ సంపదను పునః పంపిణీ చేయాలనీ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని విశాఖపట్నంలో సెప్టెంబరు 1,2,3 తేదీలలో జరుగు ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనం జయప్రదం చేయాలని శుక్రవారం పెనుకొండ పట్టణంలో నగర పంచాయితీ కార్మికుల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ ఆపాలని, గనులు కేటాయించాలని, 4 లేబర్ కోడ్‌లు రద్దు చేయాలనీ కనీస వేతనం, రూ.26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి, స్కీమ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించా లని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి, స్కీమ్ వర్కర్లు, ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్నం, భోజన, మున్సిపల్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, అనిమేటర్లు, వివిధ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్‌ని రాజకీయ వేధింపులకు పాల్పడుతూ వేదిస్తున్నారని వేధింపులు ఆపాలని డిమాండ్ చేసారు. ఏఐటీయూసీ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మని, గజేంద్ర, బావక్క, మహేష్, శాంతమ్మ పాల్గొన్నారు.

ఎంవి రమణ మృతి పట్ల సంతాపం

విశాలాంధ్ర-ఒడిసి రూరల్: ఉమ్మడి అనంతపురం జిల్లా సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎంవి రమణ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మండల సిపిఐ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం సుందరయ్య కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ ఎంవి రమణ పేద ప్రజల పక్షాన ఎన్నో ఉద్యమాలను చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో గొప్ప గుర్తింపును సిపిఐ పార్టీలో పొందారన్నారు , ఆయన లేని లోటు కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చలపతి, సీనియర్ నాయకులు పూల శ్రీనివాసులు పాల్గొన్నారు.

అన్ని చెరువులను కృష్ణా జలాలతో నింపుతాం..

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

విశాలాంధ్ర-కొత్తచెరువు: పుట్టపర్తి నియోజకవర్గంలోనే అన్ని చెరువులకు హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణ జలాలతో నింపుతామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. మండల పరిధిలోనే మరుకుంటపల్లిలో ఎస్సీ కాలనీలో గ్రామ ప్రజలు, దాతల సహారంతో 50 లక్షల రూపాయలతో కుటెమ్మ దేవి ఆలయాన్ని నిర్మించి శుక్రవారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా గ్రామస్తులు ఆమెకు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటెమ్మ దేవి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఎల్లవేళలా ఉండాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పింఛన్లను పెంచామన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు అన్నారు. రైతులకు అవసరమైన పరికరాలను సబ్సిడీ పైన అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోనే 193 చెరువులకు కూడా నీటిని తీసుకొచ్చి వదులుతామన్నారు. తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు వారి రుణం తీర్చుకోలేనిది అన్నారు. అనంతరం గ్రామంలో చౌక ధాన్యపు డీలర్ షాపులను ప్రారంభించారు. నిత్యవసర సరుకులు ప్రజలకు సక్రమంగా పంపిణీ చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ, గాజుల చంద్ర, శివప్రసాద్, సుబ్బారెడ్డి, రామకృష్ణ, కిష్ట, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఎస్టీల జీవితాలలో వెలుగు నింపడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ టీఎస్ చేతన్ చెప్పారు.ప్రపంచ ఆదివాసీల దినోత్సవం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ఘనంగా నిర్వహించారు, ఎస్టీ కమిషన్ మెంబర్ వడిత్యా శంకర్ నాయక్ గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి మోహన్ రావు హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం ఉద్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.దేశంలో 10 కోట్ల మంది ఎస్టీలు ఉంటే, రాష్ట్రంలో 30 లక్షల మంది, జిల్లాలో వారి సంఖ్య 84 వేల మంది ఉంటారన్నారు. ఆదివాసీలు, నాగరిక తను అందిపుచ్చుకున్న వారికి అవినాభావ సంబంధం ఉందన్నారు. ఆదివాసీల దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమాన్ని జయప్రదంగా జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. అంతరించిపోతున్న ఆయా జాతుల ప్రజలను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా వైద్య పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ఆధార్ కేంద్రాల ద్వారా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆధార్ కార్డులు లేని ఎస్టీలందరికీ తక్షణమే కార్డులు అందజేస్తామన్నారు. జనన ధ్రువీకరణ పత్రం జారీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ వసతి గృహాలలో సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు. ఇంటి నివేసిన స్థలాల పంపిణీ ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాలు వరకు చేస్తామన్నారు. పదో తరగతిలో ఎస్టీల ఉత్తీర్ణత శాతం పెంచేలా చూస్తామన్నారు. ఈనెల 30వ తేదీలోపు అన్ని శాఖలు హెచ్ ఓడిలతో, ఎస్టి కులాల సభ్యులతో, ఇక ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో ఎస్టి సమస్యలపై ప్రత్యేక సమావేశం నా ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పటిష్టంగా అమలు చేస్తామన్నారు.

కదిరి తహసీల్దార్‌గా మురళీ కృష్ణ

విశాలాంధ్ర-కదిరి: కదిరి మండల తహసిల్దారుగా మురళీ కృష్ణ శుక్రవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. మురళీ కృష్ణ చిత్తూరు జిల్లా కుప్పం తాలూకా శాంతిపురం మండలం తహసీల్దార్ గా భాధ్యతలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కదిరి తహసీల్దార్ బదిలీలో ఇక్కడ భాధ్యతలు స్వీకరించారు. మురళీ కృష్ణ మాట్లాడుతూ సిబ్బంది సహాయ సహకారాలతో ప్రజలకు విశేష సేవలందిస్తాన్నారు.

బాధ్యతలు స్వీకరించిన హిందూపూర్ తహసీల్దార్

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం మండల తాహల్దాసీగా గురువారం జి. వెంకటేశులు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎలక్షన్ నిమిత్తం పనిచేస్తున్న శివప్రసాద్ రెడ్డి బదిలీ అయ్యారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ న్యాయం చేస్తానని, వారి పని నిమిత్తం మండల తహసిల్దార్ కార్యాలయం కు వచ్చిన ప్రతి ఒక్కరూ నేరుగా నాతో కలవచ్చునని జి.వెంకటేశు తెలిపారు.

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన తహసీల్దార్లు, డీఎస్పీ ..

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన డీఎస్పీ శ్రీనివాసులు, పరిగి మండల తహసిల్దార్ హసీనా సుల్తానా, పెనుకొండ తాహసీల్దార్ శ్రీధర్, రొద్దం తాహసిల్దార్ నాగేంద్ర, మంత్రికి అధికారులు పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలాల యొక్క రెవెన్యూ సమస్యలపై చర్చించారు. ఆయా మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచలోహ శ్రీకృష్ణుని విగ్రహానికి విరాళమివ్వండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని యాదవి వీధిలో గల శ్రీ జయ కృష్ణ స్వామి దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలలో గ్రామోత్సవంలో భాగంగా శ్రీకృష్ణ స్వామి పంచలోహ ఉత్సవ విగ్రహం తయారు చేయుటకు దాతలు విరాళాలిచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ వివేకుల్లయప్ప యాదవ్ కోరారు. రూ.5,116లు ఆపైన విరాళములు ఇచ్చిన దాతల పేర్లు దేవాలయంలో లిఖించబడునని తెలిపారు.

పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు...

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సారే వీధిలో గల పెద్దమ్మ తల్లికి శ్రావణమాసం సందర్భంగా 12 తమలపాకులతో ప్రత్యేక అలంకరణ చేసి, ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగిందని అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తాదులు పేరిట ప్రత్యేక అర్చనలు, తమలపాకులు అర్పించారు.

డీఏవోగా బాధ్యతలు స్వీకరించిన సుబ్బలక్ష్మమ్మ

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ పరిపాలన అధికారినిగా(డీఏవో) పి.సుబ్బలక్ష్మమ్మ పదవీ బాధ్యతలను స్వీకరించారు. శుక్రవారం ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఉన్న రమేష్ బాబు పదవీ విరమణ పొందడం, డీఏఓ ఇంచార్జి గతంలో ఉన్న అంపయ్య ద్వారా చార్జ్ తీసుకోవడం జరిగింది. అనంతరం కార్యాలయ అధికారులు, సిబ్బంది డీఏఓకు పుష్ప గుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సుబ్బలక్ష్మి అమ్మ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజలు రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చేస్తానని తెలిపారు.

పండ్ల తోటల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర-బుక్కపట్నం: పండ్ల తోట పెంపకంతో రైతులకు అధిక లాభాలు చేకూరుతున్నాయని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పండ్ల తోటల పెంపకానికి ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తూ ఎక్కువమంది రైతులను పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి చూపించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మామిడి చెట్లు నాటేందుకు ఆసక్తి గల రైతులు ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద తమ భూములలో గుంతలను తీసుకునేందుకు దరఖాస్తులు చేసుకోవాలనితెలిపారు. ఐదు ఎకరాల లోపు భూమి గల ఆసక్తి కలిగిన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, 1బి, రేషన్ కార్డు, సన్న కారు లేదా పెద్ద కారు రైతు ధ్రువీకరణ పత్రం, జాబ్ కార్డ్ జిరాక్స్ కాపీలను ఫీల్డ్ అసిస్టెంట్ అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ అధికారి ఈశ్వరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సునీల్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 10, ఆగస్టు 2024

స్థలాన్ని ఆక్రమించి ఇల్లు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర–ఉరవకొండ : మండల పరిధిలోని రాకెట్ల తండా గ్రామానికి చెందిన తిప్పన్నా నాయక్ అనే వ్యక్తి తమ సొంత స్థలాన్ని ఆక్రమించి ఇల్లు నిర్మించుకున్నారని అతనిపై చర్యలు తీసుకొని మా స్థలాన్ని వెనక్కి ఇప్పించాలని అదే గ్రామానికి చెందిన చిన్న రామప్ప నాయక్ ఉరవకొండ తాసిల్దార్ మహబూబ్బాషాకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక తాసిల్దార్ని కలిసి ఆయన వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా చిన్న రామప్పనాయక్ మాట్లాడుతూ రాకెట్ల తాండ గ్రామంలో 1999 సంవత్సరంలో అప్పటి తాసిల్దార్308 సర్వే నెంబర్లో ప్లాట్ నెంబర్ 12లో తన తల్లి రుక్మిణి బాయ్ పేరు మీద రెండున్నర సెంట్లు స్థలాన్ని ఇవ్వడం జరిగిందని అక్కడ తాము గుడిసి వేసుకొని జీవించే వారమని గుడిసె శిథిలావస్థకు చేరుకోవడంతో అదే గ్రామంలో వేరే ఇంట్లో కాపురం ఉంటున్నామని తెలిపారు. తమ సొంత చిన్నాన్న తిప్పన్న నాయక్ దౌర్జన్యంగా స్థలం ఆక్రమించి ఇల్లు నిర్మించాడని అతనిపై చర్యలు తీసుకొని తమ స్థలాన్ని వెనక్కి ఇప్పించాలని కోరారు.

గర్భవతులకు భోజనం పంపిణీ

విశాలాంధ్ర,తాడిపత్రి: పట్టణంలోని కొత్త కూరగాయల మార్కెట్ అంబేద్కర్ నగర్ హాస్పిటల్ వద్ద శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భవతులకు భోజనం, మందులు పంపిణీ చేశామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సంజీవరెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు పౌష్టికాహారంతో కూడిన భోజనం చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేసే పౌష్టికాహారం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గర్భవతులకు భోజనం, మందులు పంపిణీ చేస్తామని అందులో భాగంగానే ఈ శుక్రవారం దాత అరవింద నారాయణ రెడ్డి, లయన్ హరిత సహకారంతో భోజనము, మందులు పంపిణీ చేశామన్నారు.

నూతన తహసిల్దార్ ఆనంద కుమార్ సవాళ్లు ఎదుర్కోగలరా..?

విశాలాంధ్ర–చిలమత్తూర్ రూరల్: ఎమ్మెల్యే బాలకృష్ణ హ్యాట్రిక్ విజయం సాధించిన విషయం తెలిసిందే. హిందూపురంనియోజకవర్గంలోని చిలమత్తూరు మండల రెవెన్యూ తహసిల్దారుగా బాధ్యతలు గురువారం స్వీకరించిన ఆనంద్ కుమార్ కొత్తసవాళ్లను ఎదురుకోగలరా అన్న ఊహాగానాలు మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. గతంలో పనిచేసిన తహసిల్దార్లు సిబ్బందిని అదుపు చేయలేక పలు రకాలుగా ఇబ్బందు లు పడిన సంఘటనలు లేకపోలేదు. గత తహసిల్దార్లకు, వీఆర్వోలు పూర్తిస్థాయిలో సహకరించకపోవడంతో అడ్మినిస్ట్రేషన్ తప్పుదోవ పట్టిందని చర్చించుకుంటున్నారు. అయితే వీరు వారు అనే తేడా లేకుండా రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మునిగి తేలుతున్నట్లు వినికిడి, వీర్ని కట్టడి చేయడంలో గత తహసిల్దార్లు విఫలమయ్యారు. ఈ సవాళ్లను ఎదుర్కొని కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఆనంద్ కుమార్ తన మార్క్ అడ్మినిస్ట్రేషన్ కొనసాగిస్తారని చిలమత్తూరు మండల ప్రజలు ఆశిస్తున్నారు. అందుకు అనుగుణంగా అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు సైతం తహసిల్దారు కు సహకరించాల్సిన అవసరం ఉంది. మండల రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది గతంలో ప్రతి పనికి లెక్క కట్టించుకొని ముక్కు పిండి వసూలు చేసేవారని మండల ప్రజలకు తెలిసిందే. వీర్ని గత తహసిల్దార్ లు కట్టడి చేయలేకపోయారు. ఇందులో భాగంగా ప్రస్తుతం చార్జ్ తీసుకున్న ఆనంద్ కుమార్ సిబ్బందిపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టి ఒక గాడిలో పెట్టి తన మార్క్ అడ్మినిస్ట్రేషన్ చేస్తారని అటు అధికార పార్టీ నాయకులతో పాటు ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా విశ్వసిస్తున్నారు. అయితే చిలమత్తూరు తహసిల్దార్ ఏ మేరకు తన పాలన విధానాన్ని కొనసాగిస్తారన్నది వేచి చూడాలి..!

మన ఆరోగ్యం మన చేతుల్లోనే..!

విశాలాంధ్ర–ఓబుల దేవర చెరువు: మాతృత్వం ఒక వరమని ఆ స్థానాన్ని పదిలంగా నిలుపుకోవాల్సిన బాధ్యత ప్రతి గర్భవతి పై ఉందని ఇందుకోసం వైద్యులు సూచించిన సలహాలు, జాగ్రత్తలు తప్పక తూచ పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్యాధికారి డాక్టర్ భాను ప్రకాష్ తెలిపారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణం నందు నిర్వహించిన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భం దాల్చిన ప్రతి ఒక్కరూ ప్రాథమిక దశ నుండి అన్ని ఆరోగ్య సూచనలు పాటిస్తూ సురక్షిత కాన్పు ద్వారా సంతానాన్ని పొందాలని ఇందుకుగాను వైద్యులు సూచించే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా రక్తహీనత కు దోహదం చేసే పౌష్టికాహార లోపాలను, సీజనల్ వ్యాధులు అయిన మలేరియా డెంగ్యూ వ్యాధుల పట్ల అవగాహనతో జాగ్రత్తలు తీసుకోవాలని ఐరన్ పోషక పదార్థా లు లభించే ఆకుకూరలు, బెల్లం, లివర్ వంటివి సమృద్ధిగా తీసుకుంటూ సీజనల్ వ్యాధులలో ముఖ్యమైన మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు, ఫైలేరియా, చికెన్ గున్యా వంటి సాధారణ మరియు ప్రాణాంతక వ్యాధుల పట్ల ఆరోగ్య అవగాహన ఏర్పరచుకొని నివారణ మెలకువలను తెలుసుకోవాలని పేర్కొన్నారు. డాక్టర్ కమల్ రోహిత్ మాట్లాడుతూ గర్భవతుల సకాల, సత్వర నమోదు, హై రిస్క్ లక్షణాలు గుర్తింపు, వైద్య పరీక్షలు, ప్రభుత్వ ఆసుపత్రుల యందు సురక్షిత కాన్పు, సకాలంలో శిశువుల కు టీకాలు మరియు ప్రభుత్వ సంక్షేమ ఆరోగ్య పథకాలు ఈ గొలుసుకట్టు ఆరోగ్య నియమాలు పాటించినప్పుడే మాతృ, శిశు మరణాలను నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమమునకు హాజరైన 62 మంది గర్భవతులలో 34 మంది హై రిస్క్ వారుగా గుర్తించి ఉచిత స్కానింగ్ సిఫారసు, ప్రత్యేక చికిత్స తో పాటు ఉచిత మందుల పంపిణీ చేశారు. కాగా హాజరైన గర్భవతులకు మరియు వారి సహాయకులకు రోటరీ క్లబ్ ప్రతినిధులు రంజిత్ కుమార్, పృధ్విరాజ్ మరియు వారి బృందం భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో వారి భాగస్వామ్యాన్ని, సేవా నిరతను అందరూ ప్రశంసిస్తూ అభినందనలతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమం నందు ఆసుపత్రి సిబ్బంది, ఆరోగ్య మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తహసిల్దార్ కు అభినందనలు వెల్లువ

విశాలాంధ్ర–పెనుకొండ: మండలానికి నూతన తాహసిల్దార్గా శ్రీధర్ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన మాజీ సింగల్ విండో అధ్యక్షుడు కసిరెడ్డి గారి భాస్కర్రెడ్డి, తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి చంద్రశేఖర్, నంజప్ప మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే విద్యార్థుల సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర–కొత్తచెరువు: ఉద్యమాలతోనే విద్యార్థుల సమస్యలు పరిష్కారమవుతాయని మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరమేష్ తెలిపారు. జిల్లా ఎస్ఎఫ్ఐ ఆరవ జిల్లా ప్లీనరీ సమావేశాలు కొత్తచెరువులోని ధర్మవరం రోడ్డులోని శాంతి నికేతన్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. అనంతరం వందలాదిమంది విద్యార్థులతో 4 రోడ్ల కూడలిలో విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు కలిసి భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలువిద్యను ప్రైవేటీకరణ చేయడానికి ప్రభుత్వ విద్యను ప్రతిష్ట పరచడంలో విఫల మవుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు అవుతున్న విద్యార్థులకు వసతి దీవెన, విద్యా దీవెన, అమ్మఒడి పథకాలు అందలేదన్నారు. తక్షణమే వాటిని ప్రభుత్వం అందించాలన్నారు. అన్ని మండల కేంద్రాలలో సంక్షేమ హాస్టల్లో నిర్మించాలన్నారు. నియోజకవర్గ కేంద్రాలలో ఐటిఐ కళాశాల, డిగ్రీ కళాశాల నిర్మాణాలు చేపట్టాలన్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల యొక్క సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి, బాబ్జాన్, పవన్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, హర్ష కుమార్, సిపిఎం నాయకులు అంజి ,ముత్యాలు, నాగమణి, శ్రావణి, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు వల్లఅధిక లాభాలు

విశాలాంధ్ర–బుక్కపట్నం: రైతులు తమ పంట నమోదు ద్వారా అధిక లాభాలు దిగుబడులు పొందవచ్చు అనివ్యవసాయ అధికారి సతీష్ బాబు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తకోట, గూనిపల్లి గ్రామాలలో ఈ పంట నమోదుపై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సతీష్ బాబు మాట్లాడుతూ మండలం లో సాధారణ సాగు విస్తీర్ణం 7886 హెక్టర్లు కాగా ఇప్పటి వరకు 4350 హెక్టరలలో వివిధ పంటలు సాగు చేశారని తెలిపారు. కావున పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని, ఈ పంట నమోదు వలన ప్రభుత్వం ప్రకటించే ఇన్సూరెన్స్, అకాల వర్షాల వలన పంట దెబ్బతింటే ఇన్పుట్ సబ్సిడీ, గిట్టుబాటు ధర లేనప్పుడు ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసినప్పుడు అమ్మడానికి ఉపయోగ పడతాయని తెలిపారు. ప్రతి రైతు ఏ పంట సాగు చేసి ఉంటే ఆ పంటనే నమోదు చేసుకోవాలని, సదరు రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు 15వ తారీకు లోపల పంట నమోదు తో పాటు ఈకెవైసి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట పంచాయతీ కార్యదర్శి శంకర్, విఆర్ఓ పోతులయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది బి. సూర్యనారాయణ, అన్నపూర్ణ, రైతులు పెద్దరెడ్డెప్ప, చంద్ర, మల్లికార్జున, వీరనారప్ప,రవి, తిప్పయ్య,గంగులప్ప, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదివాసీల దినోత్సవం

విశాలాంధ్ర–గుడిబండ: మండలంలోని మందలపల్లితండాలో ప్రపంచ ఆదివాసీల దినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆహార భద్రత అధికారి రామ చంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందుతున్న సహాయ సహకారాల గురించి గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన వాటి గురించి వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బంగారమ్మ, పంచాయతీ కార్యదర్శులు అమరేష్, అరుణ, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొని ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డ్ మెంబర్ శాంతమ్మ గోపీనాయక్, మదన్ మోహన్ నాయక్, జయరాం నాయక్,తొణిసే నాయక్,గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం దాడి చేసిన దుండగలను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర–అనంతపురంఅర్బన్ : విజయవాడలో స్మృతివనంలో అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన దుండగలను కఠినంగా శిక్షించాలని మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పసలూరి డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహం పై దాడికి నిరసనగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఎదుట అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు. ఈసందర్భంగా పసలూరి ఓబిలేసు మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత అంబేద్కర్ భావజాలంపై దాడులు ప్రారంభమయ్యాయని వాపోయారు. ఈప్రభుత్వాలు మనువాద అజెండాను అమలుపరుస్తూ నచ్చని వారి పై కుట్రపూరిత దాడులు చేస్తున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహం దాడి వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సామాజిక నాయకులు కుళ్లాయప్ప, దాసరి ఆదినారాయణ, న్యాయవాది చంద్రచర్ల హరి, సంత్ రవిదాస్ ట్రస్ట్ చైర్మన్ పారా వరప్రసాద్, ఓబులప్ప, రాజేష్, నారాయణస్వామి, రామాంజి, దావీద్లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర–రాయదుర్గం : ఒకటి రెండవ వార్డు సచివాలయం నందు సీజనల్ వ్యాధులపై బిఎం నాదల్ అవగాహన సదస్సు శుక్రవారం రోజున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఎం నాదల్ మాట్లాడుతూ స్వచ్ఛ సీజనల్ వ్యాధులు ఎండాకాలం వానాకాలం చలికాలం వంటి కాలాల్లో వచ్చే విష నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. విష జ్వరాలు డయేరియా మలేరియా కలరా వంటి వ్యాధులు ఒక్క దోమ కాటు వల్ల వస్తాయని బియం నాదల్ పేర్కొన్నారు. దోమలను చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని వంట గదులను శుభ్రంగా ఉంచుకొని ఆహారాన్ని తినడం, తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా చేసి మున్సిపాలిటీ ఆటోలకు ఇవ్వడం చెత్తను చుట్టుపక్కల పరిసరాల్లో బహిరంగంగా చెత్తను పరిసర ప్రాంతాల్లో వేయకూడదన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర–నల్లమాడ: మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు శుక్రవారం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల, కుటాలపల్లి యూపీ పాఠశాల తదితర పాఠశాలల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘణంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ రమావత్ భారతీబాయి,డీఈఓ మీనాక్షి, ఎంఈఓలు వేమనారాయణ, సురేష్బాబు హాజరయ్యారు. సందర్భంగావారు మాట్లాడుతూ గిరిజనహక్కుల పరిరక్షణ, ఆచార్య వ్యవహారాల సంస్కృతి కార్యక్రమాలపై సూచనలు సలహాలు ఇచ్చారు. సర్పంచ్ భారతీబాయి, బీలేనాయక్, నారాయణ కు సన్మానం చేశారు.

ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర–నల్లమాడ: మండల కేంద్రములోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ మెను ప్రకారం తిండి పదార్థాలు వడ్డిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.తరగతి గదులతో పాటు వంటశాల, పరిసరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ మీనాక్షి, ఎంఈఓ లు వెంకటనారాయణ,సురేష్ బాబు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన దళిత సంఘం నాయకులు

విశాలాంధ్ర–ముదిగుబ్బ: మండల వ్యాప్తంగా గురువారం జరిగిన స్కూల్ మేనేజ్మెంట్ యాజమాన్య కమిటీ ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో ఎస్సీ అభ్యర్థులకు చైర్మన్, వైస్ చైర్మన్లగా ఏకగ్రీవంగాఎన్నుకోబడినందుకుగానూ ముఖ్య కారుకులైన రాష్ట్ర ఆరోగ్య వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు, ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్కు దళిత సంఘం నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. దళిత సంఘం నాయకులు మాట్లాడుతూ గతంలో కూడా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా సామాజిక వర్గాలకు పెద్దపీట వేసిందని మేము ఎప్పుడూ కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు, మండలంలో అందర్నీ సమన్వయం చేసుకుంటూ నిత్యం అందుబాటులో ఉండి మా ఎస్సీ అభ్యర్థులు అత్యధికంగా ఏకగ్రీవం అవ్వడానికి కారణమైన, తెలుగు దేశంపార్టీ ముదిగుబ్బ మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్కు పూల మాలలు వేసి శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై నమ్మకం ఉంచి మా సామాజిక వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినందుకు, మేము పాఠశాలల అభివృద్ధిలో ముందు ఉండి,పార్టీకి మంచి పేరు తెస్తామని పాఠశాలల విద్య నాణ్యత లోను, మౌలిక వసతుల కలపనలలోనూ రాజీ పడకుండా, పార్టీతో ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు పోతామని తెలియజేసారు, అదేవిధంగా ఏ,బి,సి,డి వర్గీకరణ కు అంగీకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు ఎస్ రంగనాయకులు, రామాంజనేయులు,వి ఆదినారాయణ, జి అశోక్,ఏ రాజా, జి నరసింహులు, బి తరుణ్,బి రాజశేఖర్, కంచర్ల రవి,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ ప్రాధాన్యత గుర్తెరిగి చోరీకి గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోండి

విశాలాంధ్ర–అనంతపురం: జిల్లాఎస్పీ కె.వి. మురళీకృష్ణ శుక్రవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో రూ. 53 లక్షల విలువ చేసే 266 సెల్ ఫోన్లు అందజేశారు.వీటిల్లో మిస్ అయినవి 221 కాగా... చోరీకి గురైనవి 45 మొబైల్ ఫోన్లు ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అందజేసిన వాటితో కలిపి ఇప్పటి వరకు జిల్లా పోలీసుశాఖ అందజేసిన మొబైల్ ఫోన్లు 8886... వీటన్నింటి విలువ సుమారు రూ. 15.04 కోట్లుజిల్లాలో ప్రజల మొబైల్ ఫోన్లు చోరీకు గురై అవి ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో రాజీపడని జిల్లా పోలీసులు ప్రస్తుతం అందజేస్తున్న మొబైల్ ఫోన్లలో అనంతపురం జిల్లా నుండి 183, శ్రీ సత్య సాయి 41, కర్నూలు15, కర్ణాటక 11, చిత్తూరు 05, తెలంగాణ 06, విశాఖపట్నం ప్రాంతాల నుండి సెల్ ఫోన్ రికవరీ చేశారన్నారు. సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయొద్దని సూచించారు. అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు ఉంటేనే కొనాలన్నారు.ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రదేశాలలో మోసపు మాటలతో నమ్మబలికే వారి పట్ల ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అపరిచితులతో ఫోన్ కొనడం వల్ల ఇటు సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు అటు కొన్న వ్యక్తి కూడా నష్టపోతాడని గుర్తించి దూరంగా ఉండాలన్నారు. మొ బైల్ ఫోన్లు తస్కరించే వారిపై ప్రత్యేక నిఘా వేసిన జిల్లా పోలీస్ ... చాట్ బాట్ సేవల ద్వారా బాధితులకు న్యాయం చేస్తున్న అనంత పోలీసులు.ఫోన్ చోరీకి గురైనా మిస్ అయినా చాట్ బాట్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సెయిర్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. సెయిర్లో ఎలా నమోదు చేసుకోవచ్చో చాట్బాట్లో సూచనలు కూడా చేశాం. వెంటనే సిమ్, ఐఎంఈఐ నంబర్లను బ్లాక్ చేస్తారు. సదరు మొబైల్ నంబర్, ఫోన్లో ఉన్న విలువైన సమాచారం దుర్వినియోగం కాకుండా ఉండే వీలుంటుంది. ప్రజలు పోగొట్టు కున్న సెల్ ఫోన్లు జవాబు దారీగా అందించేందుకు కృషి చేసిన జిల్లా పోలీస్ సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్ మరియు సిబ్బందిని అభినందించారు.బిల్లు లేకుండా సెల్ ఫోన్ అమ్ముతామంటు నమ్మబలికే వ్యక్తులు,సెల్ ఫోన్దుకాణాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రాంతాలలో అనుమానాస్పదంగా సంచరించే వారిపై సమీపంలోని పోలీసు స్టేషన్కు లేదా డయల్-100 కు సమాచారం చేరవేయాలన్నారు.మీ సెల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా చోరీకు గురైనా ఈకింద కనవరిచిన లింక్స్ ఓపెన్ చేసి సమాచారం పొందుపరచండి.

లింగ వివక్షతపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర–ఉరవకొండ : వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి ఆధ్వర్యంలో లింగ వివక్షత పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ మాట్లాడుతూ లింగ వివక్ష భావన చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంది.ఎందుకంటే సమాజంలోని అనేక మూలలు..మూలల్లో మానవ హక్కుల ఉల్లంఘన కేసులు ఉన్నాయి. చారిత్రాత్మకంగా, స్త్రీల కంటే పురుషులు మెరుగైన ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ సోపానక్రమాలలో ఉంచబడ్డారు. అయినప్పటికీ, ఈపరిస్థితిని అరికట్టడానికి.. మహిళలను ద్వితీయ శ్రేణి స్థితి నుండి తొలగించడానికి పరిపాలనా సంస్థలు అనేక కార్యక్రమాలు చేపట్టాయి. ముందంజలో చాలా చేసినప్పటికీ, భారతదేశాన్ని వివక్ష రహిత దేశంగా మార్చడానికి ఇంకా చాలా ఖాళీలు ఉన్నాయి. లింగ వివక్ష యొక్క మూలాలు చిన్నతనం నుండే నాటబడ్డాయి..సమయం గడిచేకొద్దీ అది బలపడుతుంది. జీవితంలోని వివిధ దశలలో వారి అవకాశాలను పరిమితం చేయడం ద్వారా దేశంలోని మహిళలను అసమానంగా ప్రభావితం చేసే అనేక కారణాలు ఉన్నాయి. భారతదేశంలో లింగ వివక్షకు గల సాధారణ కారణాల గురించి మరింత చర్చించారు ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ వివక్ష యొక్క బీజాలు బాల్య దశ నుండి పెరగడం ప్రారంభిస్తాయి, ఇక్కడ కుటుంబం మరియు దగ్గరి బంధువులు అబ్బాయిలు మరియు అమ్మాయిలను ముందుగా ఉన్న నిబంధనల ఆధారంగా వారి వద్ద ఉన్న అవకాశాలు,వనరులకు సంబంధించి వేరు చేస్తారు. ఎంపీహెచ్ఈఓ గురుప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, సూపర్వైజర్లు సుశీలమ్మ, నాగ శంకర్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, ఎం ఎల్ హెచ్పీలు, గర్భవతులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్

విశాలాంధ్ర–పుట్టపర్తి: జిల్లాలోని పోలీస్ సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసినట్లు శ్రీ సత్యసాయి జిల్లా అదనపు ఎస్ పి పేర్కొన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ కు27 మంది పోలీసు సిబ్బంది నుండి పిటీషన్లు స్వీకరించారు. ఇందులో సర్వీస్ రూల్స్ ప్రకారం పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పి వి. రత్న ఆదేశాల మేరకు. సిబ్బంది సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ నిర్వహించారు. బదిలీలు, సస్పెన్షన్ రీటక్, సరెండర్ లీవ్ , ఇతర సమస్యలపై సిబ్బంది పిటీషన్లు అందజేశారు. సిబ్బంది సమస్యలను ముఖాముఖిగా తెలుసుకున్న అదనపు ఎస్పీ సర్వీస్ రూల్స్ ప్రకారం పరిష్కారం చూపాలని సిబ్బంది యొక్క న్యాయపరమైన సమస్యలను పరిష్కరిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్ విష్ణు తో పాటు, పోలీసు కార్యాలయం సూపరింటెండెంట్ మల్లికార్జున, మురళి నాగరాజు, బాల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటలను పరిశీలించిన వ్యవసాయ సహాయ సంచాలకులు

విశాలాంధ్ర–ముదిగుబ్బ: ముదిగుబ్బ మండలం కొడవండ్ల పల్లి పంచాయతీ నందు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ మరియు మండల వ్యవసాయ అధికారి లక్ష్మి నరసింహులు కలసి పాలెం వెంకట్ నారాయణ వేసిన వేరుశనగ పంటలను పరిశీలించి,వివిధ రకాల పంటలకు సంబంధించి తెగుళ్ళు మరియు చీడ పీడలు గురించి,రైతులను అడిగి వాటికి సంబంధించిన సలహాలు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు నివారణకు వాడాల్సిన మందుల గురించి, రైతులకు తెలియపరచడం జరిగింది.అలాగే పంట నమోదు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

వర్షాభావ పరిస్థితులకు తగ్గట్టు ప్రత్యామ్నాయ పంటల అవసరానికి ప్రభుత్వం విత్తనాలను రాయతీ పై అందిస్తుందని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వి ఏ ఏ శివ నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరానికి కృషి - భూతేగౌడ్

విశాలాంధ్ర–అగళి : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరానికి కృషి చేయడం జరుగుతుందని ఏపీజీఇఎ మడకశిర తాలూకా అధ్యక్షుడు భూతేగౌడ్ పేర్కొన్నారు. అగలి మండలకేంద్రంలో మడకశిర నియోజకవర్గ స్థాయి ఏపీజీఇఎ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు వి.భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందప్ప సారథ్యంలో ప్రభుత్వ ఉద్యోగస్తులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని, పరిష్కార మార్గాలపై చర్చించారు. ఉద్యోగుల నుండి సభ్యత్వ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర తాలూకా అధ్యక్షుడు భూతేగౌడ, తాలూకా కార్యదర్శి రాంప్రసాద్, మడకశిర తాలూకా ఉపాధ్యక్షులు త్యాగరాజు స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నటరాజు, తాలూకా ట్రెజరర్ వేణుగోపాల్, ఏపీ ఎన్జీవో మడకశిర తాలూకా జనరల్ సెక్రెటరీ రంగనాథ్, రెవిన్యూ సిబ్బంది దొడ్డే గౌడ, వైద్య ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఫణిరాజు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యత్వాన్ని 25 మంది వరకు తీసుకోన్నారు.

గర్భిణీలకు పౌష్టికాహారం ,భోజన వసతి కల్పించిన మంత్రి

విశాలాంధ్ర–పెనుకొండ: మండలం గుట్టురులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు విచ్చేసే గర్భిణీలకు మరియు అదేవిధంగా సోమందేపల్లి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు విచ్చేసిన గర్భిణీలకు గత 5 సంవత్సరాలుగా పౌష్టిక ఆహారము మరియు భోజనం వసతి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

గుండెపోటుతో టీడీపీ కార్యకర్త మృతి

విశాలాంధ్ర–బొమ్మనహాళ్ : మండలంలోని చంద్రగిరికి చెందిన టీడీపీ కార్యకర్త బోయ చంద్రశేఖర్ (33) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకుడు ధనంజయ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం గుండెపోటు రావడంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. టిడిపిలో క్రియాశీలకంగా పనిచేశారని తెలిపారు. గురువారం జరిగిన ఎస్ఎంసీ ఎన్నికల్లో భాగంగా చంద్రశేఖర్ భార్య మల్లమ్మను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలో సభ్యులుగా ఎన్నుకున్నారని తెలిపారు. ఇంతలోనే చంద్రశేఖర్ మరణం దురదృష్టకరమని ఆయన తెలిపారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ టిడిపి కార్యకర్త బోయ చంద్రశేఖర్ కుటుంబానికి ప్రగాఢ సంతాన వ్యక్తం తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు.

ఆర్డిటి ఆధ్వర్యంలో రూరల్ గర్ల్స్ అథ్లెటిక్స్ పోటీలు

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నందు శుక్రవారం వివిధ మండలాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న హై స్కూలు బాలికలకు అండర్-14, అండర్-16 విభాగాలలో 60 మీటర్స్ రన్, 100మీటర్స్ రన్, 200 మీటర్స్ రన్, లాంగ్ జంప్, షాట్ పుట్ ఈవెంట్స్ నందు ఆర్ డి టి వారు పోటీలు నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఐ రాజేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్, ఈపోటీల్లో గెలుపొందిన వారికి మెడల్స్ మరియు సర్టిఫికెట్లు ప్రధానం చేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఎటిఎల్ సుధాకర్, సిబ్బంది ప్రభుత్వ బీడీలు మరియు పి ఈ టీలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏటిఎల్ సుధాకర్ మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ స్థానాలు గెలుపొందిన వారికి అనంతపురం జరిగే పోటీలకు అర్హత పొందినట్లు తెలిపారు. అనంతలో పోటీలకు వెళ్లే లోపు క్రీడాకారులు మంచి తర్ఫీదు పొంది జిల్లా స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

చిన్నారులకు బుక్కులు పెన్నులు పలకలు పంపిణీ

విశాలాంధ్ర–చిలమత్తూర్ రూరల్: కోడూరు లోని అశోక్ కుమారుడైన హేత్విక్గౌడ్ పుట్టిన రోజు రోజు సందర్భంగా ఆ గ్రామ ప్రాథమిక పాఠశాల లోని పిల్లలకు బుక్కులు ,పెన్నులు, పలకలు పంపిణీ చేయడం జరిగినది. దీంతో ఆ చిన్నారులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం తండ్రి అశోక్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నా కుమారుడు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ఈ పాఠశాలలో సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.